కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 12 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# మిర్చి ధరలు పెంచాల్సిందే..

- మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరపాలి..
- గిట్టుబాటు ధర కోసం మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి
- క్వింటాకు రూ.25వేల పైన చెల్లించాలని డిమాండ్
- లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిక

17న తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

- సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మిర్చి ధరల క్షీణతపై రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోందని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. తెగుళ్ల తీవ్రత, గణనీయంగా పెరిగిన పెట్టుబడుల నేపథ్యంలో క్వింటాకు కనీసం రూ.25వేలు చెల్లిస్తేనే రైతులకు కొంతమేరకైనా గిట్టుబాటు మిగతా 2లో..

## మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి

- మిర్చి రైతును ఆదుకోకుంటే ఆందోళన
- వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తే పతనం తప్పదు
- రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం



2



## ప్రకాష్ నగర్ వంతెనపై రాకపోకలు షురూ...

5






## కేసీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్జేసి కృష్ణ



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఎర్రవెల్లి లోని తన వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ ఎస్ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు గుండాల కృష్ణ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కృష్ణ ఈనెల 17వ తారీఖున అది నేత పుట్టినరోజు సందర్భంగా ముందస్తుగా క శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేసీఆర్ ఆర్ జె సి కృష్ణ తో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణన గురించి ఆరా తీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులను అధినేత కేసిఆర్ కు కృష్ణ వివరించారు. ఖమ్మం ప్రజలు ఎదుర్కొన్న మున్నేరు వరద సమస్యను ప్రత్యేకించి ఆరా తీసిన అధినేత కేసిఆర్.. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రిటర్నింగ్ వాల్, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.బీసీల పక్షాన మొండి వైఖరి వహిస్తున్న. ప్రభుత్వ విధానంపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో త్వరలోనే ప్రజలకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు.

# మిర్చి ధరలు పెంచాల్సిందే..

(మొదటిపేజీ తరువాయి..)

అవుతుందన్నారు. గతేడాది ఇదే సమయంలో క్వింటాల్ రూ.23వేలు ధర ఉందని గుర్తు చేశారు. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు చొరవ చూపి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరపాలనిడిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులతో కలిసి నున్నా నాగేశ్వరరావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఖమ్మం మార్కెట్‌కు సోమవారం ఒక్కరోజే లక్ష బస్తాలకు పైగా మిర్చి అమ్మకానికి వచ్చిందన్నారు. జెండా పాట రూ.14 వేలకు పైగా పలికినా అధిక భాగం మిర్చిని క్వింటాల్ రూ.13వేలలోపు ధరకే కొనుగోలు చేశారని తెలిపారు. పంట తెగుళ్ల బారిన పడటంతో నాణ్యత లేదనే పేరుతో క్వింటా రూ.6-8వేలకే కొనుగోలు చేస్తున్నారని వివరించారు. పెట్టుబడులు కూడా పూడే పరిస్థితి లేక రైతులు ఆందోళన చెందుతున్నారని, జిల్లాలో ఇటీవల ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. గార్ల మండలం సీతంపేట గ్రామానికి చెందిన బాణోత్ ధర్మా ఐదు ఎకరాలు కౌలుకు తీసుకొని మిర్చి సాగు చేస్తే 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని తెలిపారు. దానిని ఖమ్మం మార్కెట్‌లో రూ.11వేలకు విక్రయించా డని, ధర బాగా తగ్గిందనే మనోవ్యథతో చేను



దగ్గరకు వెళ్లి గుండెపోటుతో మరణించాడని వివరించారు. అంతకుముందు కూసుమంచిలో ఓ రైతు, రఘునాథపాలెం మండలం రేగులచలకకు చెందిన మాధవరావు, కోటపాడు రైతు భూపతిరావు ఇలా ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. సీపీఐ(ఎం) బృందం మార్కెట్‌ను సందర్శించినప్పుడు రోజుండే ధర కన్నా రూ.వెయ్యి అదనంగా పెంచుతున్నారని తెలిపారు. ఆ తర్వాత మళ్లీ యథాస్థితేనని చెప్పారు.దీనిపై జిల్లాకు చెందిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులు నష్టపోకుండా చూడాలని, మద్దతు ధర చెల్లించాలని ఆదేశాలిచ్చినా ఉపయోగం లేదన్నారు.

**మిర్చి బోర్డు ఏర్పాటుకు డిమాండ్..**

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ముందుకొచ్చి మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేస్తే రైతుకు గిట్టుబాటు ధర లభిస్తుం దని, ప్రయివేటు వ్యాపారులు సైతం మంచి రేటు పెడతారని చెప్పారు. రైతులు తిరుగుబాటు చేస్తే తప్ప ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. గతంలో రైతులు ఆందోళనలతో మార్క్‌ఫెడ్, నాఫెడ్ ద్వారా ఖమ్మం మార్కెట్లో మిర్చి కొనుగోళ్లు జరిపిన సందర్భాలు ఉన్నాయన్నారు. సుగంధ ద్రవ్యాల జాబితాలో ఉన్న మిర్చి బోర్డు ప్రస్తుతం కేరళలో ఉందని, మద్దతు ధర కోసం దానిని ఏపీ, తెలంగాణ సరిహద్దులో ఉన్న ఖమ్మంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బుధవారం నుంచి మిర్చి రైతు లతో సమావేశాలు నిర్వహించి ఆందోళనలకు సమాయత్తం చేస్తామన్నారు. మిర్చి ధరలపై తెలంగాణ రైతుసంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని పంటలకు బోనస్ ఇవ్వాలని, ఇప్పటికే వరికి అది కూడా సన్నాలకు మాత్రమే ఇస్తున్న బోనస్‌ను కూడా సకాలంలో చెల్లించాలని కోరారు. వరితో పాటు మిగిలిన ఆహార పంటలన్నింటికీ బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, బొంతు రాంబాబు, మాదినేని రమేష్, వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల డైరీ ఆవిష్కరించిన ఎస్. ఈ సురేందర్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం విశ్రాంత భవన్, గెస్ట్ హౌస్ నందు ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమడైరీ ను విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీ ఏ.సురేందర్ ఆవిష్కరించారు . వాల్ క్యాలెండర్ ను, స్ .ఏ ఓ.శ్రీధర్ , డీ.ఈ టెక్నికల్ బాబురావు , డిఇ హీరాలా ల్ , డి.ఈ సి హెచ్ నాగేశ్వరరావు , ఆవిష్కరించినారు . టేబుల్ క్యాలెండర్ ను రాష్ట్ర నాయకులు కిరణ్ చక్రవర్తి , డిఈ వెంకటేశ్వర్లు , కే.రామారావు , ఎం. ప్రసాద్ ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమానికి కె రామారావు , అధ్యక్షత వహించినారు . దీనిలో కార్యదర్శి ఏ డి . బి రామకృష్ణ , నివేదిక ప్రవేశ పెట్టినారు . ట్రెజరర్ ఏవో శ్రీధర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ దేవహంస , యస్. రామారావు , పలువురు అసిస్టెంట్ ఇంజనీర్లు ,సబ్ ఇంజనీర్లు , అకౌంట్స్ ఆఫీసర్లు , జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు , ఫోర్ మెన్ , లైన్స్మెక్టర్ , లైన్మెన్ , అసిస్టెంట్ లైన్మెన్ , ఆర్టిజన్ , పీసు రేట్ , అన్ మేన్ కార్మికులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథి సూపరెంటెండింగ్ ఇంజనీర్ సురేందర్ మాట్లాడుతూ విద్యుత్ శాఖ చాలా అత్యంత కీలకమైన రంగము అని దీనిలో పనిచేసేటప్పుడు చాలా జాగ్రత్త వహించాలని వినియోగదారులకు సేవలు అందిస్తూనే ఉద్యోగుల సంక్షేమము పై దృష్టి కొనసాగించాలని కోరినారు . వివిధ అంశాలలో కష్టపడి పనిచేస్తున్న అసోసియేషన్ కార్మికులను అభినందించినారు . మాట్లాడిన నాయకులు ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు తమ లక్ష్యాలను కొనసాగిస్తూ , రావాల్సిన హక్కుల కోసం ఐక్యంగా ఉండాలని , పోరాడాలని సూచించినారు.

# మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి

- **మిర్చి రైతును ఆదుకోకుంటే ఆందోళన**
- **వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తే పతనం తప్పదు**
- **రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మిర్చి ధరను స్థిరీకరించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వ్యవసాయ ఉత్పత్తుల ధరలను స్థిరీకరించకపోవడం వల్లే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మిర్చి ధరలు పతనమై రైతులు తీవ్ర ఆవేదనకు, ఆందోళనకు గురవుతున్నారని



ఆయన తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ ఉత్పత్తుల ధరలు రోజు రోజుకు తగ్గుముఖం పడుతున్నాయని తద్వారా వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆయన తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులు రైతు వద్ద ఉన్నప్పుడు ఒక ధర రైతు చేయి దాటగానే వ్యవసాయ ఉత్పత్తులకు ఎలా రెక్కలు వస్తున్నాయని హేమంతరావు ప్రశ్నించారు. రైతు వద్ద ఉన్నప్పుడు లేని ధర రైతు చేయి మారగానే ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. మిర్చి ధరకు సంబంధించి తక్షణం మిర్చి బోర్డును ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. రైతాంగాన్ని విస్మరించిన ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదని, రైతులను విస్మరిస్తే పతనం తప్పదని హేమంతరావు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చి ధర కోసం త్వరలో ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని ఈ సందర్భంగా హేమంతరావు తెలిపారు.

## కవితను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్జేసి కృష్ణ

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు,ఎం.ఎల్.సి. కల్వకుంట్ల కవిత ను బి.ఆర్.ఎస్.పార్టీ సీనియర్ నాయకులు గుండాల కృష్ణ మంగళవారం హైదారాబాద్ లోని ఆమె నివాసం లో మర్యాద పూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణన, బీసీ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేకూర్చే విధంగా ప్రకటించిన బీసీ కులగణన నివేదికలపై చర్చించారు. బీసీల పక్షాన బిఆర్ఎస్ పార్టీ వ్యహరించనున్న విధానాల గురించి ఇరువురు చర్చించారు.



# వాడిన వంట నూనెను వినియోగిద్దాం..

- బయో డీజిల్ గా రీసైక్లింగ్ కు ప్రోత్సహిద్దాం
- ప్రజా ఆరోగ్యం పై దృష్టి సారిద్దాం
- నగరంలో రెస్టారెంట్ల పై అవగాహన
- ఈకోనోవా ఎనర్జీ సదస్సులో ఫుడ్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్






ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

నగరంలోని ప్రజారోగ్యంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ ఆర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు, మంగళవారం నగరం లోని ప్రముఖ రెస్టారెంట్ల యజమానులతో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు నిర్వహిం చారు ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి ఈకో నోవా ఎనర్జీ నిర్వాహకులు కొండా సాయినాథ్ అధ్యక్షత వహించారు, ముఖ్య అతిథిగా విచ్చేసిన ముఖ్య అతిథిగా విచ్చేసిన కిరణ్ కుమార్ మాట్లాడుతూ ,వంటనూనెను బయో డీజిల్ గా మార్చటానికి సురక్షితంగా ఉంటుందని వివరించారు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రారంభించిన రూకో ద్వారా బయో డీజిల్‌గా సేకరించడం తోపాటు ఆరోగ్య ప్రమాదాలను తగ్గించవచ్చని క్యాన్సర్ మతిమరుపు వ్యాధులను తగ్గించవచ్చని సూచనలు చేశారు , ఖమ్మం నగరంలోని అన్ని రెస్టారెంట్ల నిర్వాహకులు రోడ్ల వెంబడి రహదారుల వెంట వివిధ వ్యాపారాలు చేసుకొని వినియోగిస్తున్న వాడిన నూనెను వృధాగా పారబోయి వద్దని వివరించారు, ఒకసారి వాడిన నూనెను తిరిగి మరల వంటలకు ఉపయోగిం చడం వల్ల ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దని సలహా ఇచ్చారు, ప్రజా ఆరోగ్యమే ధ్యేయంగా రెస్టారెంట్లో వ్యర్థ నూనెను ప్రజల జీవితాలతో చెలగాట మారడమే కాకుండా ఆరోగ్య సైతం దెబ్బతింటాయనీ గుర్తు చేశారు, పర్యావరణ కాలుష్యం ప్రమాదంలో పడకుండా ప్రజల్లో చైతన్య తీసుకురావాల్సిన ఆవశ్యకతను వివరించారు ,అతిథులను ఈ సందర్భంగా నిర్వాహకులు కొండా సాయినాథ్ వేదికపై ఆహ్వానించి సన్మానించారు ఈ సదస్సులో శిక్షణ సేఫ్టీ అధికారి శరత్ కుమార్ పోలాస్ యజమాని పోలా శ్రీనివాసరావు రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు రెస్టారెంట్ యజమానులు నరసింహారావు సిబ్బంది దీక్షిత్ రవితేజ వర్మ వివేక్ ప్రీతం మధు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆశయాలను విద్యార్థులు నెరవేర్చాలి






- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి రవిబాబు
- ఘనంగా సాహితి జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

స్థానిక బురాన్ పురంలోని సాహితి జూనియర్ కాలేజి 9వ వార్షికోత్సవం శనివారం ఐ ఎం ఎ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఖమ్మం డి.ఐ.ఇ.ఓ కే.రవిబాబు , డి ఇ సి మెంబెర్ సింహచలం ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ వెంకన్న స్వాగతోపన్యాసంతో విద్యాసంవత్సరంలో సాధించిన ప్రగతి నివేదికను సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.రవిబాబు మాట్లాడుతూ.. విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలని, చదువు తో పాటు క్రీడలు, ఇతర రంగాలలో కూడా ప్రావీణ్యం కల్పించి వారిని ఉత్తమములుగా తయారు చేయటానికి లెక్చ రర్స్, యాజమాన్యం పాటుపడాలని అన్నారు. కార్యక్రమంలో చైర్మన్ నాగేశ్వరరావు, సెక్రటరి కరస్పాండెంట్ శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ , డైరెక్టర్ కొండె వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్చి క్వింటా కు రూ. 25వేలు



- మద్దతు ధర నిర్ణయించాలి
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనుగోలు చేయాలి
- ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి
- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

మిర్చి క్వింటా కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా సంస్థలు నా ఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం వైరా సుందరయ్య నగర్ లో రైతులు మిర్చి రైతులకు ఆదుకోవా లని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గత రెండు సీజన్లో మిర్చి ధర పూర్తి స్థాయిలో పతనం కావడంతో రైతులకు గిట్టుబాటు కావడం లేదని అన్నారు,

గత సంవత్సరం సీజన్ ప్రారంభం లో ఇరవై ఐదు వేల రూపాయలు ధర ఉంటే నేడు 12 వేల రూపాయలు ధర కి పడిపోయింది అన్నారు.మరో వైపు వైరస్, తెగుళ్లు, నల్లి బారిన పడి దిగుబడి తగ్గింది అని అన్నారు, ఇప్పటికే ఖమ్మం జిల్లా లో నాలుగురు మిర్చి రైతులు ఆత్మహత్యలు చేసుకు న్నారు అని అన్నారు మిర్చి రైతులను ఆదుకోవాల ని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల ధర నిర్ణయించి నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని , ఖమ్మం జిల్లాలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాణాల శ్రీనివా సరావు, మాజీ ఎంపిపి బొంతు సమత, మాది నేని రజినీ, తోట నాగేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, రుద్రాక్షల నరసింహాచారి, బండారుపల్లి వెంకటేశ్వరరావు, యల్లమంచిలి భోగేశ్వరావు, వడ్లమూడి మధు, అమరనేని కృష్ణ, శ్రీనివాసరావు, పాసంగులపాటి చలపతిరావు, చిట్టోజ్ నాగేశ్వరరావు, శీలం వి రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాష్ నగర్ వంతెనపై రాకపోకలు షురూ...





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం ప్రకాష్ నగర్ వంతెనపై నుండి వాహన రాకపోకలు ప్రారంభమయ్యాయి. ఈ విషయంలో మాట నిలబెట్టుకున్న మంత్రి తుమ్మల ప్రకాశ్ నగర్ మున్నేరు హై లెవల్ బ్రిడ్జి పై రాకపోకలు పునరుద్ధరణ పనులు వేగంగా పూర్తి చేయించారు. గత సెప్టెంబర్ 1న మున్నేరు వరద ఉధృతి కి దెబ్బతిన్న హై లెవల్ బ్రిడ్జి, బ్రిడ్జి స్పాన్స్ పక్కకు జరగడం తో నిలిచిన రాకపోకలు...

మరమ్మత్తు లు పూర్తయిన బ్రిడ్జి పరిశీలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.... చరిత్రలో ఎన్నడూ లేని విధంగా మున్నేరు వరదలతో ప్రకాశ్ నగర్ హై లెవల్ బ్రిడ్జి దెబ్బతింది.

9 స్పాన్స్ దెబ్బతినడం వల్ల రాకపోకలు నిలిపివేయడం జరిగిందన్నారు. ఆధునిక టెక్నాలజీతో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో డిస్ ప్లేస్ అయిన స్పాన్స్ యథాతథ స్థితిలో ఉంచారని మంత్రి తుమ్మల అన్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కు వచ్చే రైతాంగం కు ప్రకాశ్ నగర్ బ్రిడ్జి కీలకం కావడంతో నేటి నుంచి రాకపోకలు పునరుద్ధరణ ఉంటుందని అధికారులు వెల్లడించారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

- **బీఆర్ఎస్ మాజీ ఎంపీ నామ**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అన్ని వర్గాల శ్రేణులు, బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకొనేందుకు కలిసి కట్టుగా కృషి చేయాలని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మాజీ మంత్రి పువ్వాడ నివాసంలో జరిగిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా




నామ మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే మండల, జిల్లా పరిషత్ ప్రాదేశిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుదారులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజా సమస్యలపై చొరవగా స్పందిస్తూ, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలని నామ సూచించారు. ఎంపీపీ, జడ్పీ ఎన్నికల్లో సత్తా చాటి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ గారికి కానుకగా ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిణామాలను గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్జేసీ కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, బొమ్మెర రామ్మూర్తి, ఖమ్మం కార్పొరేషన్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాక్బుల్, ఖమ్మం టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, రఘునాథపాలెం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వీరునాయక్, ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేటర్లు, రఘునాథపాలెం మండలం, ఖమ్మం కార్పొరేషన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారేపల్లిలో ఎమ్మెల్సీ తాతా మధుకు ఘన స్వాగతం...





**కారేపల్లి, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం కొత్త తండా గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవాన్ని మంగళవారం గ్రామస్తులంతా కలిసి ఘనంగా నిర్వహించారు. ప్రముఖ పురోహితుడు సురేష్ శర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ తాతా మధు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్సీ తాతా మధుకు స్థానిక మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులతో కలిసి బోనాల ఊరేగింపులో ఎమ్మెల్సీ తాతా మధు పాల్గొన్నారు. నిర్వాహణ కమిటీ సభ్యుడు, సొసైటీ వైస్ చైర్మన్ ధరావత్ మంగీలాల్-అచ్చమ్మ దంపతులు ఎమ్మెల్సీ తాతా మధు మరియు ఇతర అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తోటకూరి పిచ్చయ్య, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు బానోత్ దేవ్లా నాయక్, అడపా పుల్లారావు, జిల్లా యువజన నాయకులు ముత్యాల అప్పారావు, ధరావత్ పాండ్యా నాయక్, చాగంటి కోటయ్య, మండేపూడి కోటి, మాజీ ఎంపీటీసీ ధరావత్ అచ్చమ్మ, నిర్వహణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు భూక్య బాలాజీ, అజ్మీర శంకర్, బాదావత్ రాందాస్, తేజావత్ సంతు, బాధావత్ శ్రీను, రమేష్, అజ్మీర సక్రు, మాలోతు మోహన్ తదితరులు పాల్గొన్నారు.